# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 372 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 3-3 -2025 | వెల : .రూ. 5.00




## గ్లోబల్ లీడర్లతో భారత్ కంపెనీలు పోటీ పడాలి

- కార్పొరేట్లు పరిశోధనలో పెట్టుబడి పెట్టాలి
- సృజనాత్మకత, ఆవిష్కరణలే భారత్ పెట్టుబడి
- ఆవిష్కరణలో ఐఐటీ హైదరాబాద్ అగ్రగామి
- కృత్రిమ మేధా నూతన శకానికి నూతన విప్లవం
- 'ఏక్ పేడ్ మాకే నామ్' పేరిట మొక్కను నాటిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

మెదక్ (నీలగిరి ఎక్స్ ప్రెస్): నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు దేశ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రస్తుతమున్న జనరేషన్ మార్పు, అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీపడాలని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు.

-మిగతా 2 లో



# ఈ పాపం కేసీఆర్ దే

ఎస్ఎల్‌బీసీని పదేండ్లు పడావు పెట్టడంతోనే ప్రమాదం

- సైంధవుడిలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- పాలమూరు రుణం తీర్చుకుంటా
- ఉమ్మడి జిల్లాలో 25 లక్షల ఎకరాలకు నీరు పారిస్తా
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

(నీలగిరి ఎక్స్ ప్రెస్):-వనపర్తి
ఎస్ఎల్‌బీసీని పదేండ్ల పాటు పడావు పెట్టడంతోనే కుప్పకూలిందనీ, ఈ పాపం కేసీఆర్‌ది కాదా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకు పోతుంటే గుడ్లప్పగించుకుంటూ కేసీఆర్ చూడలేదా అని విమర్శించారు. రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా.. అని గుర్తు చేశారు.

-మిగతా 2 లో

## ఉగాది రోజు గద్దర్ ఫిలీం


# అవార్డుల ప్రదానం



- నాటకరంగ కళాకారులకూ అవార్డులు
- త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరే భక్త రామదాసు జయంతి ఉత్సవాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ (నీలగిరి ఎక్స్ ప్రెస్): నాటకరంగ కళాకారులకు కూడా అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీనికోసం విధివిధానాల రూపకల్పన జరగుతున్నదని చెపాపరు. రానున్న ఉగాది పండుగ రోజు సినీ కళకారులకు గద్దర్ ఫిలిం ఆవార్డులు అందిస్తామనీ, నాటక కళాకారులకు కూడా అదే రోజు ఇవ్వాలా, లేక మరోరోజు అవార్డులు ప్రదానం చేయాలో త్వరలో నిర్ణయిస్తామని వివరించారు. తెలంగాణ సంగీత నాటక ఆకాడమీ ఆధ్వర్యాన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో

-మిగతా 2 లో



## అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీష్

- ఆర్డర్‌పై ట్రంప్ సంతకం

వాషింగ్టన్
అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీష్‌ను పేర్కొంటూ ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన కార్యనిర్వాహక ఆదేశాలపై ఆయన సంతకం చేశారు. తాజా ఆదేశాలు ఫెడరల్ ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు తమ సేవలను, పత్రాలను ఆంగ్లేతర భాషల్లో కొనసాగించాలా, వద్దా? అని

-మిగతా 2 లో



## అధైర్య పడొద్దు అండగా ఉంటా.

మల్కపేట రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయకుంటే రైతుల కోసం రోడ్డెక్కుతాం..
నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంటి ముందు కూర్చుంటాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ఎల్లారెడ్డిపేట/ సిరిసిల్ల టౌన్
మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయకుంటే రైతుల కోసం రోడ్డు ఎక్కుతామని, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంటి ముందు కూర్చుంటానని బీఆర్ఎస్ వర్కింగ్

-మిగతా 2 లో

# చదువు,సంస్కారం, రాజకీయం నేర్పింది వనపర్తే

తెలంగాణకు నాడు ఊపిరి పోసింది చిన్నారెడ్డి

-తెలంగాణకు మేలు చేయాలని మోడీకి ఉంది కానీ కిషన్ రెడ్డికి లేదు
-వనపర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి

వనపర్తి,మార్చి 02(నీలగిరి ఎక్స్ ప్రెస్): వనపర్తి నుంచి సర్వం నేను నేర్చుకున్న రాజకీయాల్లో నేను రాణించడం లో వనపర్తి పాత్ర ఉంది వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాదని వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆదివారం వనపర్తి సభలో రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది.ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు,వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి.. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డనని
25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి.బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయిమా ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం.రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నాం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాంమహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు

-మిగతా 2 లో





## అసెంబ్లీ ప్రొరోగ్

-గవర్నర్ నోటిఫికేషన్ జారీ

-హైదరాబాద్
శాసనసభ, శాసనమండలిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రోరోగ్ చేశారు. అందుకు అనుగుణంగా ఆదివారం ఆయన నోటిఫికేషన్ జారీ చేశారు. డిసెంబరులో ప్రారంభమైన సమావేశాలను ప్రోరోగ్ చేయకుండానే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం, ఎస్సీ వర్గీకరణ, కులగణన నివేదికలపై తీర్మానాన్ని ఆమోదించాయి.

-మిగతా 2 లో

# గ్లోబల్ లీడర్లతో భారత్ కంపెనీలు పోటీ పడాలి

(మొదటి తరువాయి)

సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆయన ఆదివారం పర్యటించారు. ఐఐటీ హైదరాబాద్‌లో జరుగుతున్న పలు ఆవిష్కరణల నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పర్యటించారు. ముందుగా 'ఏక్ పేడ్ మాకే నామ్' పేరిట ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందానుద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి, ఆవిష్కరణలపై కార్పొరేట్ పెట్టుబడి అవసరాన్ని ఎంతో ప్రాముఖ్యతగా తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు దేశ పురోగతి, భవిష్యత్‌ను తీర్చి దిద్దడానికి ఎంతో కీలకమవుతాయన్నారు. ఐఐటీల శాస్త్రీయ పరిశోధనలతో 20 కోట్ల మంది రైతులు నేరుగా బ్యాంకుల్లో ప్రోత్సాహం పొందుతున్నారని తెలిపారు. డిజిటల్ మార్కెటింగ్ అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు సృజనాత్మకతపై దృష్టి సారించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశం ఒక గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఆలోచనలు, ఆవిష్కరణ, సాధనలో ఐఐటీ హైదరాబాద్ అగ్రగామిగా నిలచినందుకు ప్రశంసించారు. మౌలిక సదుపాయాలు అవసరమైనప్పటికీ 300 మంది అధ్యాపక బృందం అంకితభావం, కృషి, సృజనాత్మకతతో ఎన్నో విజయాల్ని సాధిస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. కృత్రిమ మేధస్సు ప్రతి క్షణం ఆదర్శవంతమైన మార్పును తీసుకొస్తుందని అన్నారు. ఐఐటీ హైదరాబాద్ నినాదం, లోగోను పరిశీలించినప్పుడు రెండూ కీలకమైనవిగా కనిపిస్తున్నాయన్నారు. మానవాళి కోసం సాంకేతికతను కనిపెట్టడం, ఆవిష్కరించడం గొప్ప విషయాలని గుర్తు చేశారు. జ్ఞానం విస్తరణ, పెరుగుదల అనే పదాలు తెలుగు నుంచి తీసుకోద్దాయని, భారత దేశం గొప్ప భాషల భూమి అని అన్నారు. సంస్కృతం, బంగ్లా, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ అనేక భాషలున్నాయని, పార్లమెంట్‌లో 22 భాషల్లో ఏకకాలంలో అనువాదం చేయబడుతుందన్నారు. మనం ప్రతి భాషనూ పెంపొందించుకోవాలన్నారు. నేటి యువత సముద్ర ఉపరితలం, లోతైన సముద్రం, భూమి, భూగర్భం, ఆకాశం, అంతరిక్షాన్ని మాత్రమే చూడాలన్నారు. టెక్ టైకూన్‌లు ఉద్భవిస్తున్నాయని, ఏ స్థాయిలోనైనా ప్రపంచ అగ్రశేణి కార్పొరేట్‌లో పనిచేసే ఒక్క భారతీయ ఆత్మను మనం చూడలేనే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతే ఆ మార్పును తీసుకురావాలన్నారు. మీ మనస్సులో అద్భుతమైన ఆలోచనలు ఉంచుకోవాలన్నారు. పచ్చిమ దేశాల్లో మీ సహచరులు ఏమి చేస్తున్నారో పరిశీలించమని కోరారు. ఐఐటీ విద్యార్థులు, అధ్యాపకులను పార్లమెంట్ సందర్శనకు తాను అతిథులుగా ఆహ్వానిస్తూ మేథోమధన సెషన్స్ నిర్వహిస్తున్నా మన్నారు. ఐఐటీ హైదరాబాద్ అధ్యాపక బృందం, విద్యార్థులు సైతం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఐటీ చైర్మెన్ బీవీ మోహన్‌రెడ్డి, ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి, ఎంపీ రఘునందర్‌రావు, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాపం కేసీఆర్‌దే

(మొదటి తరువాయి)

కృష్ణా జలాలను ఆంధ్రాకు తరలించుకు పోతున్నారంటే అది కేసీఆర్ దుర్మార్గం వల్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 811 టీఎంసీలుండే కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగేలా 500.12 టీఎంసీలు తీసుకెళ్లేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రణాళిక బోర్డు వైఎస్ చైర్మెన్ చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లకు శ్రీకారం చుట్టారు. వనపర్తి జీజీహెచ్ భవన నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం, జెడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీ భవనాలు, వనపర్తి ఐటీ టవర్, శ్రీ రంగాపురం దేవాలయం పనులు, పెబ్బేరు 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనం, రాజానగరం, పెద్దమందడి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ఆయన వనపర్తిలో 12 సంవత్సరాలపాటు అద్దెకు ఉన్న ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని సీఎంకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఆ ఇంటితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన పాఠశాల గురువులు, మిత్రులతో కలిసి సీఎం భోజనం చేశారు. వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రుణమేళా, జాబ్ మేళా స్టాల్స్‌నూ పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో



ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వనపర్తిలో పుట్టి.. అచ్చంపేటలో పెరిగి.. చదువు, సంస్కృతి నేర్చుకొని, కొడంగల్ నుంచి రాజకీయంగా రాణిస్తున్న తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా రుణం తీర్చుకుంటానని అన్నారు. రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఐదేండ్ల క్రితం వనపర్తిలో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారని తెలిపారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదని, మంచితనమని, తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి అని చెప్పారు. వనపర్తిలో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 25.50 లక్షల మంది రైతులకు రూ.22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని కోరారు. రూ.7625 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్లకు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని తెలిపారు. 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని, దాని కోసం ఆర్టీసీకి రూ.4500 కోట్లు చెల్లించామన్నారు. వనపర్తి సాక్షిగా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదేనన్నారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా.. అని మహిళలను ఉద్దేశించి సీఎం అన్నారు. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశామన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతో ఇస్తున్నామన్నారు. పదేండ్లలో నిరుద్యోగ యువతకు కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కానీ ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదన్నారు. ఆయనే ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని ప్రశ్నించారు. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా అని నిలదీశారు. పదేండ్లలో పాలమూరు ఎత్తిపోతలతో పాటు బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదని, ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయిందని కేసీఆర్ చెప్పాలని నిలదీశారు.

# మోత్కూల గూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్ట మహేందర్ 40 వేల రూపాయల విరాళం

-మోత్కుల గూడ శ్రీ వినాయక, ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు విరాళం

-తన అభిమాన నాయకుడుఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా విరాళం నగదు అందజేత

**షాద్ నగర్, మార్చ్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మోత్కుల గూడ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో, దేవాలయాల పునర్నిర్మాణాల కార్యక్రమాల్లో యువత ముందుకు వచ్చి పాల్గొని విరాళాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో మార్చి 04 తేదీ నుండి 06 తేదీ వరకు జరగనున్న శ్రీ వినాయక స్వామి ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట



మహేందర్ 40,000/- రూపాయల విరాళాన్ని తన అభిమాన నాయకుడైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారు విరాళం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు యువ కాంగ్రెస్ నాయకుడు జెట్ట మహేందర్ కు ఉండాలని, ఆయన కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలని, భగవంతుని ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా.

(మొదటి తరువాయి)

ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవుని గుట్ట తండాలో సందర్శించారు. సాగునీరు అందక రైతుల పొలాలు ఎండిపోతున్నాయని, వారికి ధైర్యం ఇవ్వడానికి వచ్చానని అన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడటం జరిగిందని, రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రెండు రోజుల్లో నీటిని విడుదల చేయకుంటే రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామన్నారు.

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ 1500 ఎకరాలను కాపాడడానికి ఈ కాలువను నిర్మించారన్నారు. కాళేశ్వరం నీళ్లు వచ్చాయని చాలా ఆశతో పంటలు వేసుకోవడమే కాకుండా కొత్తగా 150 కొత్త మోటర్లు కొనుగోలు చేసి కాలువల మీద మోటర్లు పెట్టుకొని 'ఆ నీళ్లు వస్తే సాగు అవుతాది, మా జీవితాలు మేము ఆశించిన విధంగా మంచిగా అవుతాయి' అని రైతులందరూ డిసెంబర్, జనవరి మాసంలో వరి పంట నాటు వేశారన్నారు. వేసిన తరువాత కేసీఆర్ మీద కోపంతో కుట్రపూరితంగా అక్కడి నుంచి నీళ్లు తీసుకోకుండా కాళేశ్వరం పాడైపోయిందని చెప్పి అసత్యపు ప్రచారం చేశారని, దాని వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

**అధైర్య పడొద్దు అండగా ఉంటా.. : టీ స్టాల్ నిర్వాహకునికి కేటీఆర్ భరోసా**

ఆధైర్యపడొద్దు అండగా ఉంటానని సిరిసిల్లలోని 'కేటీఆర్' టీ స్టాల్ నిర్వాహకుడు బత్తుల శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. కొన్ని రోజుల క్రితం మున్సిపల్ అధికారులు బత్తుల శ్రీనివాస్‌కు చెందిన టీ స్టాల్‌ను తొలగించగా, సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులు కలిశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.10లక్షలు ఖర్చయినా సరే శాశ్వత ఉపాధి చూపిస్తానని, మంచి టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసుకోమని తెలిపారు. వారం రోజుల్లో వచ్చి తానే ప్రారంభిస్తా అని, అద్దె భారం లేకుండా ప్రత్యామ్నాయ మార్గం చూపిస్తా అని భరోసా కల్పించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్లకు చెందిన అబ్బాడి రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. గరీబొల్లమీద కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. తన వల్ల మీరు జైల్‌కు వెళ్లావంటూ రైతుకు కేటీఆర్ క్షమాపణ చెప్పారు. కేసుల గురించి భయపడవద్దని, అన్నీ తాను చూసుకుంటానన్నారు.

# అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీష్


(మొదటి తరువాయి)

ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తాయి. "ఇంగ్లీష్ అధికారిక భాషగా ఏర్పాటు చేయడం వల్ల సంభాషణలు క్రమబద్ధీకరించడమే కాకుండా ఉమ్మడి జాతీయ ప్రయోజనాలు బలోపేతమవుతాయి. సమ్మిళిత, సమర్థవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు" అని ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఈ పరిణామం దేశంలో ఐక్యతను ప్రోత్సహిస్తుందని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సమర్థతను నెలకొల్పుతుందని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. పౌరుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు మార్గాన్ని ఏర్పరుస్తుందని వైట్‌హౌజ్ అభిప్రాయపడింది. ఇంగ్లీష్‌ను అధికారిక భాషగా గుర్తిస్తూ ఇప్పటికే అమెరికాలోని 30 రాష్ట్రాలు చట్టం చేసినట్టు సమాచారం. అయితే, అమెరికా అధికార భాషగా గుర్తింపు కోసం కాంగ్రెస్ చట్టసభ సభ్యులు దశాబ్దాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ అవి సఫలం కాలేదు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొన్ని గంటల్లోనే వైట్‌హౌస్ వెబ్‌సైట్ స్పానిష్ వెర్షన్‌ను తొలగించారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడయ్యాక ఇదే విధంగా చేసినప్పటికీ.. బైడెన్ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించడం గమనార్హం.

# అసెంబ్లీ ప్రోరోగ్


(మొదటి తరువాయి)

ఈ నెలలో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తాజాగా ఉభయసభలను ప్రోరోగ్ చేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించాల్సి ఉంటుంది. అసెంబ్లీ, మండలిని సమావేశపరిచేందుకు వీలుగా గవర్నర్ మరో నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది.




# ఉగాది రోజు గద్దర్ ఫిలీం అవార్డుల ప్రదానం

(మొదటి తరువాయి)



జరిగిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. తిరువాయూర్‌లో జరిగే త్యాగరాజ ఆరోధనోత్సవాల తరహాలో రాష్ట్రంలో భక్త రామదాసు ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కళలు, కళాకారులను ఆదరిస్తుందనీ, వారికి కావలసిన అన్ని రకాల వసతులు, సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. భక్త రామదాసు 392 జయంతి ఉత్సవాలను ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రముఖ సంగీత విద్వాంసులు పద్మశ్రీ డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు, పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, కళారత్న పురస్కార గ్రహీతలు హైదరాబాద్ బ్రదర్స్ రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్ హరిప్రియ, ప్రేమా రామమూర్తి, కోవెల శాంత, డీవీ మోహన్ కృష్ణ తదితరులను శాలువాలు, పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి తెలంగాణ నాటక అకాడమీ చైర్మెన్ అలేఖ్య పుంజాల అధ్యక్షత వహించారు.

## తెలుగు పంచాంగం 3/3/2025,సోమవారం



సూర్యోదయం: ఉదయం 6:36
సూర్యాస్తమయం: సాయంత్రం 6:19
చంద్రోదయం: ఉదయం 8:47
చంద్రాస్తమయం: రాత్రి 9:49
తిథి:
చతుర్థి: మార్చి 2 రాత్రి 9:02 నుండి మార్చి 3 సాయంత్రం 6:02 వరకు
పంచమి: మార్చి 3 సాయంత్రం 6:02 నుండి మార్చి 4 మధ్యాహ్నం 3:16 వరకు
నక్షత్రం:
రేవతి: మార్చి 2 ఉదయం 8:59 నుండి మార్చి 3 ఉదయం 6:39 వరకు
అశ్విని: మార్చి 3 ఉదయం 6:39 నుండి మార్చి 4 ఉదయం 4:29 వరకు
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:04 నుండి 12:51 వరకు
అమృత కాలం: రాత్రి 9:56 నుండి 11:23 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:59 నుండి 5:47 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 8:04 నుండి 9:32 వరకు
యమగండం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:28 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:51 నుండి 1:38 వరకు, మధ్యాహ్నం 3:12 నుండి 3:58 వరకు

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం..!

-పేద విద్యార్థుల భవిష్యత్ పునాది ఈ కళాశాల..!
-నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు..!
-షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..!
-దాతల సహకారంతో నిర్మిస్తున్న కళాశాలకు స్లాబ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..!

**షాద్ నగర్, మార్చ్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లో కళాశాల ప్రాంగణంలోనే నిర్ణయించబడుతుందని అక్కడినుండే దేశ భావి భారత పౌరులుగా విద్యార్థులు తయారవుతారని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు చరిత్రలో నిలిచిపోయే విధంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం దాతల సహకారంతో నిర్మిస్తున్న కళాశాల నిర్మాణానికి పట్టువదలని విక్రమార్కుడిలా కంకణ బద్ధుడై పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నారు సోమవారం నాడు కళాశాల నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ నిర్మాణ పనులను తాపితో ప్రారంభించారు రాజకీయ పార్టీలకు అతీతంగా ఎలాంటి భేషజాలు లేకుండా అందరి సహాయ సహకారాలతో నిర్మించాలని ప్రతి పేద విద్యార్థినీ విద్యార్థులకు విద్య అవసరమని ఆ విద్యతోనే వారు ఎక్కడికైనా వెళ్లి బ్రతకగలుగుతారని ఒక కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థి చదువుకుంటే చదువుతో పేదరికన్ని నిర్మూలించవచ్చని అన్నారు ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ కళాశాల నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి కొంకల చెన్నయ్య చల్లా శ్రీకాంత్ రెడ్డి రఘు విశ్వం దంగు శ్రీనివాస్ యాదవ్ మాధవులు దిలీప్ లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు..



# ఇండియాలో టెస్లా.. తొలి షోరూమ్ అక్కడే..

**న్యూ ఢిల్లీ, మార్చ్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు ఉత్సాహంగా ఉన్న టెస్లా, ముంబై బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో తన తొలి షోరూం కోసం ఒప్పందం కుదుర్చుకుందని సమాచారం. అమెరికాకు చెందిన ఈ ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ, భారత్‌లో వ్యాపారాన్ని ప్రారంభించే దిశగా మరొక అడుగు వేసినట్లు తెలుస్తోంది. బీకేసీలోని ఒక కమర్షియల్ భవనంలోని 4,000 చదరపు అడుగుల ప్రదేశాన్ని టెస్లా తన షోరూం కోసం అద్దెకు తీసుకుంది. అతి ఖరీదైన ఈ ప్రాంగణానికి నెలకు రూ. 35 లక్షల అద్దె కడుతున్నట్లు సమాచారం. ప్రస్తుత ఒప్పందం ఐదు సంవత్సరాల వ్యవధికి ఉండగా, దేశ రాజధాని ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండో షోరూం ప్రారంభించేందుకు కూడా టెస్లా సన్నాహాలు చేస్తోంది. ఇదంతా టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, భారత ప్రధాని నరేంద్ర మోదీ వాషింగ్టన్‌లో సమావేశమైన కొన్ని వారాల తర్వాత జరిగిన పరిణామం కావడం గమనార్హం. ఈ సమావేశం అనంతరం టెస్లా ఇండియాలో ఉద్యోగాల కోసం 13 నోటిఫికేషన్లను విడుదల చేయడం, భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు కంపెనీ మళ్లీ ఆసక్తి చూపుతోందని సంకేతాలిచ్చాయి. ఫిబ్రవరిలో జరిగిన ఈ కీలక పరిణామాల వల్ల, వచ్చే కొద్ది నెలల్లోనే టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టే అవకాశాలు మరింత బలపడుతున్నాయి. భారత అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై స్పష్టత వచ్చాక, టెస్లా తన వ్యూహాలను ప్రకటించే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రస్తుతం దిగుమతి చేయబడిన వాహనాలపై 110% సుంకం విధిస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ అంశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భారత్‌లో టెస్లా ప్లాంట్ ఏర్పాటు చేయడం అమెరికాకు అన్యాయం అవుతుందని అభిప్రాయపడ్డారు. "ప్రతి దేశం అమెరికాను టారిఫ్‌ల ద్వారా ఉపయోగించుకుంటోంది, భారత పరిస్థితి కూడా అలాగే ఉంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఎలాన్ మస్క్ కూడా భారత మార్కెట్లో ఎంట్రీకి తక్కువ సుంకాలు ఉండాలని కోరుతూ గతంలో పలు సందర్భాల్లో ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం ఇటీవల కొత్త విధానాన్ని ముసాయిదా రూపంలో సిద్ధం చేసింది. టెస్లా లాంటి కంపెనీలను ఆకర్షించేందుకు సరైన మార్గాన్ని అన్వేషిస్తోంది. అయితే, టెస్లా భారత్‌లో ఫ్యాక్టరీ పెట్టే అవకాశం ఇప్పట్లో ఉండకపోవచ్చు. ఆ సంస్థ మొదటగా దిగుమతుల ద్వారా మార్కెట్‌ను పరీక్షించుకొని, తర్వాత వ్యాపార వ్యాప్తిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ముంబై, ఢిల్లీలో షోరూమ్‌లతో టెస్లా భారత్‌లో తన మార్కెట్ స్ట్రాటజీని ముందుకు తీసుకెళ్లనుంది. మరి టెస్లా ఎంట్రీ భారత ఆటోమొబైల్ రంగాన్ని ఎంతవరకు ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.



# బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**ఆమనగల్లు, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈరోజు ఆమనగల్లు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముందుగా బీఆర్ఎస్ నాయకులతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అర్జున్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ అమలులో పూర్తిగా విఫలమైందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు సాధిస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, మాజీ ఎంపిటిసి కుమార్, మాజీ సర్పంచ్ సోనా శ్రీను, మాజీ ఎంపిటిసి సరిత పంతు, పరమేష్, వెంకటయ్య, లక్ష్మణ్, కుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ అమ్మా వారి దేవి కళ్యాణ మహోత్సవం



**ఇబ్రహీంపట్నం,మార్చి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కప్పపహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ అమ్మా వారి దేవి కళ్యాణ మహోత్సవం వద్దిరాజులు ఆధ్వర్యంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో అమ్మవారికి బంగారు ముక్కుపుడక సమర్పించన ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్.అనంతరం ఉత్సవ నిర్వాహకులు సన్మానించారు.

## గుడ్లనర్వ గ్రామంలో గంజాయి కలకలం



**బిజినేపల్లి, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజినేపల్లి మండలం గుడ్లనర్వ గ్రామంలో ఆదివారం గంజాయి కలకలం రేపింది. గ్రామంలో కొందరు యువకులు గంజాయి సేవిస్తూ అనేక ఆగడాలకు పాల్పడుతున్నారని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో గంజాయి బ్యాచ్‌ను చాకచక్యంతో పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై కె. శ్రీనివాసులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# పరీక్షా సమయ మార్పుపై బీజేపీ నేత శ్రీరాములు ఆగ్రహం

**హైదరాబాద్, మార్చ్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు పని వేళల్లో వెసులుబాటు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయాన్ని మార్చినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 6వ తేదీ నుండి జరగనున్న పరీక్షలు ఉదయం నిర్వహించాల్సినవి మధ్యాహ్నం 12:15 నుండి 3:15 వరకు నిర్వహిస్తామని తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటించారు. ఈ నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాములు అందెల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, కేవలం ఒక వర్గం మెప్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షా సమయాన్ని మార్చడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చని, ఏ రాష్ట్రంలోనైనా విద్యార్థులకు పరీక్షలు ఉదయాన్నే నిర్వహిస్తారని, కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ ప్రభుత్వ పాఠశాలలో హిందూ విద్యార్థులే అధికంగా ఉంటారని, కేవలం కొద్దిమంది విద్యార్థుల కోసం మెజారిటీ హిందూ విద్యార్థులు మండుటెండలో పాఠశాలకు రావడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. వెంటనే రేవంత్ సర్కార్ ఈ ఉత్తర్వులను ఉపసంహరించి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉదయాన్నే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎర్రోళ్ల రాఘవేందర్

**కడ్తాల్, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలో ప్రతి సంవత్సరం లాగే ఈ రోజు పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరుల యొక్క మొదటి రోజు ఉపవాస దీక్ష విరమణ ఇఫ్తార్ విందు జరిగింది. సాయంత్రం 6 గంటలకు కడ్తాల గ్రామపంచాయతీ పరిధిలో నూతన మజీద్ (శ్రీశైలం హైవేపై) దగ్గర జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హేమ త్. ఝా, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలి అబ్దుల్, భారీ యూసుఫ్, గౌస్, లతీఫ్, షరీఫ్, కానుగుల వెంకటేష్, కావలి కుమార్, కుమ్మరి రవికుమార్, నర్లకంటి చంద్రశేఖర్ మరియు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# వనపర్తి అభివృద్ధిలో చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

-వనపర్తి జిల్లాలో రూ.879.80 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వనపర్తి,మార్చి 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం, మండలాలలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భవనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టు చీర అందించిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్



**కడ్తాల్, మార్చి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తానున్నాననే భరోసానిస్తుంది. పేదింటి వివాహాలకు సొంతం మేనమామలు తోడుంటారో లేదో తెలియదు కానీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ మాత్రం మేనమామ లోటును భర్తీ చేస్తున్నారు. మండలంలో పెదింటి ఆడబిడ్డల వివాహం అయితే 21000 రూపాయల నగదు తో పాటు ఒక పట్టు చీరను మేనమామ కట్నం కింద కానుకగా ఇస్తున్నారు. ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన దేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి హాజరై 21000 నగదు తో పాటు పట్టుచీరను అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ డైరెక్టర్ లయక్ అలీ మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయకులు యాదయ్య వెంకటేష్ పాండు రాజు జగన్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా





-ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, మార్చ్ 2(నీలగిరి ఎక్స్ప్రెస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం లో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న బస్తీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు తిరుమలగిరి (వార్డు 7) ఇన్ఫంట్ జీసస్ కాలనీ లో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తాము ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.కాలనీ వాసులతో కలసి కాలనీ మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యేకి 30 ఏళ్ల క్రితం వేసిన తాగునీటి పైపు లైన్ తుప్పు పట్టినందున నీరు కలుషితం అవుతున్న తీరు,వాంబే ఇళ్ళ పై స్లాబు పగుళ్ళు, వాటర్ ట్యాంక్ లీకేజీ ,వీధి దీపాలు లేకపోవడం తదితర సమస్యలను స్వయంగా చూసి అక్కడినుంచే కంటోన్మెంట్ బోర్డు లోని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు.కాలనీలో బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాలు అవసరాన్ని గుర్తించి వాటి ఏర్పాటుకు తాను వెంటనే చర్యలు చేపట్టి పూర్తి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మేరీ మాన్యూల్, మురళీ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, రాకేష్ ,చాముండేశ్వరి, జెన్నిఫర్, అశోక్, విజయ్,జాన్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లోయపల్లి గ్రామంలో విగ్రహాల ధ్వంసం పై గోర్ బంజారా నాయకుల ఆగ్రహం



**మంచాల, మార్చి 2 (నీలగిరి ఎక్స్ప్రెస్)** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, లోయపల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మేరమ్మ యాడి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని గోర్ బంజారా నాయకులు మహిపాల్ కరంటోత్ డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో విద్వేషాలు నింపడానికి, అలజడులు సృష్టించడానికి కుట్రలు పన్నుతున్నట్టుగా ఈ సంఘటన చూస్తే అర్థమవుతుందని అన్నారు. విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని, అలజడికి కారణమైన వ్యక్తులపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహం ధ్వంసమైన చోటే ప్రభుత్వ అధికార లాంఛనాలతో పునః ప్రతిష్టించాలని కోరారు. ఈ సంఘటనపై ప్రభుత్వ పెద్దలు, గోర్ బంజారా నాయకులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, చర్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే బంజారాల ఆగ్రహానికి గురికాక తప్పదని మహిపాల్ కరంటోత్ హెచ్చరించారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ఇది రక్తసంబంధం కాదు, అంతకంటే ఎక్కువ అనుబంధం- రేవంత్ రెడ్డి



**వనపర్తి, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వనపర్తి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించారు. ఆయన విద్యాభ్యాసం రోజుల్లో వనపర్తితో ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తుచేసుకుంటూ, అద్దెకి ఉన్న ఇంటి ఓనర్ పార్వతమ్మ మరియు ఆమె కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “ఇది రక్తసంబంధం కాదు, అంతకంటే ఎక్కువ అనుబంధం. వనపర్తిలో విద్యాభ్యాసం చేస్తూ, ఆ సమయంలో అక్క ఇంట్లో ఆత్మీయతను ఆస్వాదిస్తూ పెరిగాను. ఈనాడు జ్ఞాపకాలను పెనవేసుకుంటూ సీఎంగా అక్క ఇంటికి వచ్చాను” అని వివరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వంశీచంద్ రెడ్డి



**ఆమనగల్, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఇఫ్తార్ విందు జరిగింది. ఈ విందులో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ మరియు చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమనగల్ మున్సిపాలిటీకి చెందిన మైనార్టీ ఆమనగల్ టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ నిర్వహించారు. ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.



**నాగర్ కర్నూల్, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్ కర్నూల్ జిల్లా పట్టణ కేంద్రంలోని కుమ్మెర గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేయనుండటం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదివారము శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన సందర్భంగా తెలిపారు. అలాగే, ఆలయ అభివృద్ధికి గతంలో కూడా నిధులు మంజూరు చేసినట్లు, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పడుతానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు,సంస్కారం, రాజకీయం నేర్పింది వనపర్తే

(మొదటి తరువాయి)

లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాంయాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాంబీఆర్ఎస్ ,బీజేపీ వాళ్లకి ఆడబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి.బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారు..దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించాంస్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందిసున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు.వనపర్తి సాక్షి గా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చాం.రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి.. స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత నాదే.. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశాంప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం.. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశాం.. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం.. ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యత ను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం... రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నాం.. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారు..

10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి..

ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం.ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి.22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం.పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు..పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు.. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..?

పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా,కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? .ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? ఎస్ ఎల్ బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడం తో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? అయన ప్రశ్నించారు.



ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..?

ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..?రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ **రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?.**

మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావుఅని పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది..

పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను.. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు.. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు.పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు.మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా..? పాలమూరువాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త

కేసీఆర్ నువ్వు చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు . తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి..

నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు..

మెట్రో విస్తరణ అనుమతులు , మూసీ నది ప్రక్షాళనకు నిధులు , రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నాడు.. తెలంగాణ ఏదైనా వస్తే తన ఖాతాలో కిషన్ రెడ్డి వేసుకుంటున్నాడు..

12 యేళ్ల మోదీ 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.. మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలి.తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు..కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారు.సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు.కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు ... హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు..?

ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు..? నీ దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు..

కిషన్ రెడ్డి కడుపు నిండా కుళ్లు పెట్టుకున్నాడు.. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.. అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదాం.. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లింది. కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లింది.. సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదు..? ఎంత కాలం భయపెడతవు కిషన్ రెడ్డి.. చావు మళ్లీ మళ్లీ రాదు.. చావుకు మేం భయపడం నాకు భేషజాలు లేవు.. నేను స్వయంగా నీ ఇంటికి వచ్చి తెలంగాణ సమస్యలను వివరించాను..

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది.. మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు..

కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు..?


తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడు.

తన మిత్రుడు కేసీఆర్ అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడు..

నేను తెలంగాణను అభివృద్ధి చేయవద్దా.? పాలమూరు అభివృద్ధి కి ఎవరూ అడ్డుపడినా సహించను మండిపడ్డారు.

# డోజ్ ఎఫెక్ట్..మస్క్‌కు షాక్

**- టెస్లా కార్యాలయాల ఎదుట నిరసనలు**
**-టెస్లా కొనుగోళ్లు అడ్డుకోవాలని ఆందోళనకారుల పిలుపు**
**- ఇంగ్లండ్, స్పెయిన్, పోర్చుగల్‌లోనూ నిరసనలకు నిర్ణయం**



**వాషింగ్టన్ మార్చి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలో అత్యంత సంపన్నుడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు మద్దతుదారుడు అయిన ఎలన్ మస్క్‌కి షాక్ తగిలింది. ఆయనకు వ్యతిరేకంగా అమెరికాలోని టెస్లా కార్యాలయాల ఎదుట ఆందోళనకారులు ఆదివారం భారీ నిరసన చేపట్టారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు అమెరికా అధ్యక్షులు ట్రంప్ నియమించిన డోజ్‌ని ఆందోళనకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉత్తరఅమెరికా, ఐరోపాలో ట్రంప్ విధ్వంసకర పాత్రకు పెరుగుతున్న వ్యతిరేకతకు ఈ ప్రదర్శనలు నిదర్శనం. దీనిలో భాగంగా టెస్లా కొనుగోళ్లను అడ్డుకోవాలని, ఆటంకం కలిగించాలని ఆందోళనకారులు భావిస్తున్నారు. శనివారం 50 కంటే ఎక్కువ ప్రదర్శనలు జరిగినట్టు టెస్లా వెబ్‌సైట్ పేర్కొన్నది. ఇంగ్లండ్, స్పెయిన్, పోర్చుగల్‌లతో పాటు యూఎస్‌లోని పలు ప్రాంతాల్లో మరిన్ని నిరసనలు చేపట్టనున్నట్టు ఆందోళనకారులు వివరించారు. టక్సన్, అరిజోనా సహా సెయింట్ లూయిస్, న్యూయార్క్ నగరం, డేటన్, ఒహియో షార్లెట్, పాలో ఆల్టో, కాలిఫోర్నియాల్లో ఇటీవల ప్రదర్శనలు జరిగినట్టు వార్తానివేదికలు తెలిపాయి. కొంత మంది టెస్లా యజమానులు.. తమ వాహనాలను ధ్వంసం చేసినట్టు చెప్పారు. యూదు సమూహాలు, పరిశీలకులు యూదు వ్యతిరేకత పెరుగు తుందని భయపడుతున్నారు. ఇటీవల ట్రంప్, మస్క్‌లు వేల సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తొలగించడంతో పాటు ఒప్పందాలను రద్దు చేశారు. యూఎస్‌ఏజన్సీఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్‌ఎయిడ్) తో సహా ప్రభుత్వ విభాగాలను మూసివేశారు. మస్క్ చర్యలు అమెరికా బడ్జెట్‌ను నియంత్రిం చడానికి, తన సందపను పటిష్టపరుచుకోవడానికి మార్గాలను అందిస్తున్నాయనీ, కాంగ్రెస్‌ను ధిక్కరిస్తున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. మస్క్ ముఖ్యంగా స్పేస్‌ఎక్స్, సోషల్ మీడియా ఎక్స్‌లను విస్తరించేందకు యత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఆర్థిక సహాయం అందించిన మిత్ర ఫౌండేషన్



**కల్వకుర్తి, మార్చి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని కళ్యాణ్ నగర్ కాలనీ కి చెందిన మల్లేపల్లి మంజుల అనే మహిళ చేతి ఎముక విరగడంతో, ఇంట్లోనే ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో, పట్టణానికి చెందిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు మంజుల కు ఐదు వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలో పేద ప్రజలకు అండగా, ఎటువంటి ఇబ్బందులు కలిగిన వారికి సహాయం చేయడానికి ముందుకు వస్తున్న మిత్ర ఫౌండేషన్ బృందాన్ని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## సెంట్రల్ జిల్లా యువ మోర్చా కార్యవర్గ సమావేశంలో కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి ...

పాల్గొన్న దీపక్ రెడ్డి, ఎన్ గౌతమ్ రావు, అంకెర్ల యశ్వంత్...





**హైదరాబాద్, మార్చి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ సిటీ కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ భారతీయ జనతా యువమోర్చా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా హైదరాబాదు సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు మరియు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అంకెర్ల యశ్వంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పి.అవినాష్, కృష్ణ గౌడ్, పని సాయి, భరత్ గౌడ్, దిలీప్ సింగ్ , విక్కీ సింగ్, చక్రి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్


# జీఎస్టీ వసూళ్లు 1.84 లక్షల కోట్లు

## గతంతో పోల్చితే ఫిబ్రవరిలో 9.1 శాతం వృద్ధి




జీఎస్టీ వసూళ్లు మరోసారి భారీ స్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో రూ.1.84 లక్షల కోట్ల స్థూల జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కిందటేడాది ఇదే నెలలో వసూలైన రూ.1.68 లక్షల కోట్లతో పోలిస్తే 9.1 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది. దేశీయ వినిమయం పుంజుకోవడం, ఆర్థిక రంగం తిరిగి వృద్ధి బాట పట్టడం వల్లనే జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదవుతునాయని వెల్లడించింది. గత నెలలో వసూలైన రూ.1.84 లక్షల కోట్లలో సెంట్రల్ జీఎస్టీ కింద రూ.35,204 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.43,704 కోట్లు, ఐజీఎస్టీ కింద రూ.90,870 కోట్లు, పరిహారం సెస్ రూపంలో రూ.13,868 కోట్లు వచ్చాయని పేర్కొంది. జీఎస్టీ వసూళ్లలో దేశీయంగా వచ్చిన ఆదాయం ఏడాది ప్రాతిపదికన 10.2 శాతం ఎగబాకి రూ.1.42 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే పన్ను ద్వారా రూ.41,702 కోట్లు సమకూరాయి. అలాగే రూ.20,889 కోట్ల పన్నును రిఫండ్ రూపంలో చెల్లించింది. ప్రస్తుత సంవత్సరం తొలి నెల జనవరిలో రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయ్యాయి. దీనిపై ఈవై ట్యాక్స్ పార్టనర్ సౌరభ్ అగర్వాల్ మాట్లాడుతూ..దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందడానికి ఈ జీఎస్టీ వసూళ్లే నిదర్శణమని, అంతర్జాతీయ దేశాలు అనిశ్చిత పరిస్థితిలో ఉన్నప్పటికీ పన్ను వసూళ్లు ఇంచుమించు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకోవడం విశేషమన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు 10 శాతం నుంచి 20 శాతం వరకు అధికమవగా, అలాగే తెలంగాణతోపాటు గుజరాత్, అసోం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో 1 శాతం నుంచి 4 శాతం వరకు పెరిగాయి.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా.. ఈ టూ వీలర్స్‌పై జాలీగా రైడ్ చేయవచ్చు..



పెట్రోల్ లేదా డీజిల్‌తో నడిచే టూ వీలర్స్ కంటే ఈవీ వాహనాలకు అయ్యే ఖర్చు తక్కువ. నిజానికి, 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం.. 25 కిలోమీటర్ల గరిష్ఠ వేగం, 250 వాట్ల కంటే తక్కువ శక్తి కలిగిన వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే డ్రైవ్ చేయవచ్చు. ఇక ఈ మధ్య కాలంలో మంచి రేంజ్ ఇచ్చేందుకు ఈవీ స్కూటర్లలో అధిక శక్తిగల మోటార్లను వినియోగిస్తున్నారు. అలాంటి 4 అత్యుత్తమ మోడళ్ల గురించి తెలుసుకుందాం..

**లోహియా ఓమా స్టార్**

దీని ప్రారంభ ధర రూ. 51,750లు. బ్యాటరీ 3 సంవత్సరాల వారంటీ ఇస్తారు. 4.5 నుండి 5 గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఇంధన సామర్థ్యం 4.5 లీటర్లు. 70 కి.మీ రేంజ్‌తో గంటకు 25 కి.మీ వేగంతో వెళుతుంది.

**ఆంపియర్ రియో ??ఎలైట్**

ఆంపియర్ రియో ??ఎలైట్ స్కూటర్ ధర రూ.42,999 నుంచి ప్రారంభమవుతుంది. బరువు 94 కిలోలు. వారంటీ 3 సంవత్సరాలు. 60%ఎ, 20రూాష్ట్ర% లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 60 కి.మీ. వరకు వెళుతుంది. 4-5 గంటల్లో పూర్తి ఛార్జ్ అవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 25 కి.మీ. ఎరుపు, నీలం, తెలుపు, నలుపు రంగుల్లో లభ్యమవుతుంది.

**కోమాకి ఎక్స్‌జీటీ కేఎం**

కోమాకి ఎక్స్‌జీటీ కేఎం ఈవీ ప్రారంభ ధర రూ.60,279. ఒకసారి ఛార్జ్ చేస్తే 100కి.మీ వెళ్తుంది. వేగం గంటకు 60 కిలోమీటర్లు. . 4-5 గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఇది 130-150 కి.మీ రేంజ్ అందిస్తుంది. బ్యాటరీకి 1 సంవత్సరం వారంటీ ఇస్తారు.

**ఒకినావా ఆర్30**

ఒకినావా ఆర్30 ఎలక్ట్రిక్ స్కూటీ ప్రారంభ ధర రూ.61,998 వరకు ఉంటుంది. . 3 సంవత్సరాల పాటు బ్యాటరీకి వారంటీ వస్తుంది. 250 వాట్ల శక్తితో నడిచే ఈ స్కూటర్ 60 కి.మీ రేంజ్ ఇస్తుంది. గంటకు 25 కి.మీ వేగంతో వెళ్లవచ్చు. 5 గంటల్లో ఛార్జ్ అవుతుంది

# అల్ట్రాటెక్‌లో కేశోరాం విలీనం

ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌లో బీకే బిర్లా గ్రూపునకు చెందిన కేశోరాం సిమెంట్ విలీనమయ్యాయి. ఇందుకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వద్ద ఉన్న యూనిట్‌లో ఇందుకు సంబంధించి అధికారిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏండ్ల క్రితం ఉత్తర తెలంగాణలోని బసంత్‌నగర్‌లో బీకే బిర్లా సిమెంట్ ప్లాంట్‌ను నెలకొల్పారు. ఆతర్వాతి క్రమంలో ఇక్కడే కేశోరాం సిమెంట్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం ఈ కేశోరాం సిమెంట్‌ను ఆదిత్యా బిర్లా గ్రూపు కొనుగోలు చేయడంతో ఇకనుంచి ఈ ప్లాంట్‌లో అల్ట్రాటెక్ సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి శనివారం ఈ యూనిట్‌లో కార్మికులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి, అధికారికంగా అల్ట్రాటెక్ లోగోను ఆవిష్కరించారు.





# కివిస్‌పై 44 పరుగులతో టీం ఇండియా గెలుపు



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 250 పరుగుల విజయలక్ష్యాన్ని చేధించడంలో కివిస్ వెనుక పడింది. కన్ విలియమ్సన్, మిచెల్ శాంత్నర్, విల్ యంగ్ మినహా మిగతా బ్యాటర్లెవరూ క్రీజ్‌లో నిలబడలేక పోయారు. 250 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్దేశిత 50 ఓవర్లలో మరో 27 బంతులు మిగిలి ఉండగానే 205 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో న్యూజిలాండ్‌పై టీం ఇండియా 44 పరుగుల తేడాతో విజయం సాధించి.. సెమీస్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాతో టీం ఇండియా తల పడనున్నది. 250 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కివిస్ ఓపెనర్లు విల్ యంగ్, రుచిన్ రవీంద్రల్లో రవీంద్రను ఆరు పరుగులకే హార్దిక్ పాండ్యా బౌలింగ్లో అక్సర్ పటేల్ క్యాచ్ పట్టి పెవిలియన్ బాట పట్టించాడు. అటుపై 49 పరుగుల వద్ద వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో విల్ యంగ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వన్ డౌన్ బ్యాటర్‌గా వచ్చిన కేన్ విలియమ్సన్ .. సహచర బ్యాటర్లు ఔటవుతున్నా నిలకడగా ఆడుతూ 81 పరుగులు చేశాడు. కానీ 41వ ఓవర్‌లో అక్షర్ పటేల్ వేసిన చివరి బంతిని కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి కేన్ విలియమ్సన్ ఔట్ కావడంతో కివిస్ ఆట కట్టించారు. డెరిల్ మిచైల్, టామ్ టాథమ్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ బ్రేస్ వెల్ ఎల్‌బీడబ్ల్యూ అయ్యారు. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ తీశారు. తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది. టీం ఇండియా సారథి రోహిత్ శర్మ 15, విరాట్ కోహ్లీ 11 పరుగులకే పెవిలియన్ బాట పట్టినా అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్‌లతో కలిసి శ్రేయాస్ అయ్యర్ జట్టు స్కోర్ పెంచేందుకు ప్రయత్నించాడు. శ్రేయాస్ అయ్యర్ 79 పరుగులు, అక్షర్ పటేల్ 42 పరుగులు, హార్దిక్ పాండ్యా 45 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు, క్యేల్ జామియాసన్, విల్ ఓ రూర్కే, మిచెల్ శాంత్నర్, రచిన్ రవీంద్ర చెరో వికెట్ తీశారు.

# స్పోర్ట్స్

## స్టన్నింగ్ క్యాచ్ తో కోహ్లీని పెవీలియన్ కు పంపిన ఫిలిప్స్..



2025 చాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ A చివరి మ్యాచ్‌లో భారత ఓపెనర్ శుబ్‌మన్ గిల్ త్వరగా అవుట్ కావడంతో, విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌కు వచ్చారు. కోహ్లీ 300వ ODI మ్యాచ్ ఆడుతుండటంతో అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కానీ ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీకి నిరాశే ఎదురైంది. ఇందుకు కారణం న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్ ఒక చేత్తో అద్భుతమైన క్యాచ్‌ను తీసుకుని కోహ్లీని పెవిలియన్‌లో పంపించాడు. కోహ్లీ బంతిని కట్ చేసి బలంగా షాట్ కొట్టినట్లు కనిపించింది, ఇది సునిశ్చితమైన బౌండరీగా అనిపించింది, కానీ దాన్ని ఫిలిప్స్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందుకున్నాడు. కోహ్లీ ఈ అద్భుతమైన క్యాచ్‌ను చూసి ఆశ్చర్యపోయారు, ఎందుకంటే ఫిలిప్స్ చేసిన ఆక్రోబాటిక్ ప్రయత్నం ఆయనకు నమ్మలేనిదిగా అనిపించింది. ఇది నిజంగా ఒక అద్భుతమైన క్యాచ్. కోహ్లీ అర్థం కాని విధంగా ఫిలిప్స్ వైపు చూసి డగౌట్ వైపు తిరిగిపోయారు. ఫిలిప్స్ చేసిన అద్భుతమైన క్యాచ్‌తో entire క్రౌడ్ కూడా ఆశ్చర్యపోయింది.కోహ్లీ ఈ మ్యాచ్‌లో 14 బంతుల్లో 11 పరుగుల కొరకు అవుట్ అయ్యారు. కోహ్లీ తన 300వ ఓడీఐ మ్యాచ్‌లో Matt Henry బౌలింగ్‌లో ఒక అద్భుతమైన బౌండరీ కొట్టాడు. Henry వేసిన 5వ ఓవర్‌లో, కోహ్లీ ఫుల్ బంతికి ముందుకు వచ్చి ఎగురుతూ కొట్టాడు. బెట్ తిరుగుతూ, బంతి ఆపై ఇన్నర్ హాఫ్‌లో పడ్డది, ఇది బౌండరీగా మార్చబడింది. అనంతరం మ్యాట్ హెన్రీ కోహ్లీని అవుట్ చేసి న్యూజిలాండ్‌కు కీలక వికెట్ తీసుకున్నారు. ఈ అద్భుతమైన క్యాచ్‌ను ఫిలిప్స్ అందించిన క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# రంజీ ఛాంప్ విదర్భ

## ఫైనల్లో కేరళకు తప్పని నిరాశ

నాగ్‌పూర్ (మహారాష్ట్ర) : రంజీ ట్రోఫీ విదర్భ సొంతమైంది. ఐదురోజుల పాటు ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో తొలిసారి ఫైనలిస్ట్ కేరళపై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం (37 పరుగులు) సాధించిన విదర్భ ఛాంపియన్‌గా అవతరించింది. గతంలో వరుసగా రెండు సీజన్లలో విజేతగా నిలిచిన విదర్భకు ఇది ఓవరాల్‌గా మూడో రంజీ ట్రోఫీ టైటిల్. విదర్భ బ్యాటర్ దానిశ్ మలేవార్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా, విదర్భ పేసర్ హర్ష్ దూబె 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు. ఇదిలా ఉండగా రంజీ ట్రోఫీ ఫైనల్ డ్రాగా ముగిసింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 375/9 పరుగులు చేసింది. కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులే చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో టైటిల్ విదర్భను వరించింది. రంజీ




ఛాంపియన్ విదర్భ రూ.5 కోట్లు, రన్నరప్ కేరళ రూ.3 కోట్ల నగదు బహుమతి దక్కించుకున్నాయి.